GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 01-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతాం

**రైతు భరోసా కింద రూ.27 వేల కోట్లు జమ**

**25.35 లక్షల మందికి రూ.20,677 కోట్ల రుణమాఫీ**

**మహిళల సాధికారతకు ప్రాధాన్యం.. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ**

**మంచిర్యాల, జూన్ 30 (క్రైమ్ మిర్రర్)**

రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండగలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక నుంచి మంగళవారం రైతు భరోసా నిధులను వర్చువల్‌గా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వాకాటి శ్రీహరి పాల్గొన్నారు. జిల్లాల రైతు వేదికల నుంచి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. రూ.2 లక్షల రుణమాఫీ పథకం కింద 25.35 లక్షల మంది రైతులకు రూ.20,677 కోట్ల రుణాలను మాఫీ చేసినట్లు చెప్పారు. రైతు భరోసా పథకం కింద ఎకరానికి ఏటా రూ.12 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని, ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ.27 వేల కోట్లు జమ చేశామని వెల్లడించారు. ప్రస్తుతం మరో రూ.9 వేల కోట్లను విడుదల చేస్తున్నామని, మొత్తంగా రూ.36 వేల కోట్లు రైతు భరోసాకు వెచ్చించనున్నట్లు తెలిపారు.వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు, పంట బోనస్‌కు

# మద్యం మత్తులో ఓ యువకుడు ఫ్యాన్ కొక్కనికి ఉరివేసుకొని ఆత్మహత్య



**బాలానగర్, జూన్ 30 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హరిజన బస్తీలో విషాదం చోటుచేసుకుంది. టేక్మాల్లా శ్రీకాంత్ (28) అనే యువకుడు మంగళవారం ఉదయం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ నర్సింహా రాజు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీకాంత్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ భార్య యామిని, నాలుగేళ్ల కుమారుడితో కలిసి నివాసం ఉంటున్నాడు. అతనికి మద్యం సేవించే అలవాటు ఉండటంతో తరచూ భార్య, కుటుంబ సభ్యులతో గొడవలు జరిగేవని తెలిపారు. సోమవారం రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చిన శ్రీకాంత్ భార్య, అత్తతో మరోసారి వాగ్వాదానికి దిగాడు. ప్రతిరోజూ మద్యం తాగి గొడవలు చేయొద్దని అత్త మందలించడంతో వివాదం మరింత పెరిగింది. దీంతో భార్య యామిని, అత్త ఆ రాత్రి పక్కింట్లో నిద్రించారు. మంగళవారం ఉదయం సుమారు 6:30 గంటలకు ఇంటికి వెళ్లి చూడగా, శ్రీకాంత్ ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే స్థానికుల సహాయంతో అతడిని దించి ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ ఘటన జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**గంగిపల్లిలో గ్రామైక్య సంఘ భవనం ప్రారంభించిన మంత్రి వివేక్**

**వచ్చే నెల నుంచి పెన్షన్లు.. నియోజకవర్గంలో వేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**

**మంచిర్యాల జూన్ 30 (క్రైమ్ మిర్రర్)**

మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో రూ.15 లక్షల డీఎంఎఫ్‌టీఈ



# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి)

నిధులతో నిర్మించిన గ్రామైక్య సంఘ భవనం, ఇందిరమ్మ ఇంటిని మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంఘాలకు రూ.21 వేల కోట్ల రుణాలు అందించామని, సకాలంలో చెల్లిస్తే మరింత రుణం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాంల తయారీ, పెట్రోల్ బంకుల నిర్వహణలోనూ మహిళా సంఘాలకు అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వచ్చే నెలాఖరుకు దాదాపు వెయ్యి ఇళ్లు పూర్తవుతాయని మంత్రి వెల్లడించారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్య సాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే నెల నుంచి పెన్షన్ల పంపిణీ కూడా ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన్ ఏర్పాటు చేశామని, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ మహిళా భవనాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.

### ఓటరు జాబితా సవరణపై ఆదేశాలు

గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టర్ పరిశీలించారు. జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ, సేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకే ఓటరు ఒకే నమోదు ఉండేలా చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలు యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

రూ.4 వేల కోట్లు, వ్యవసాయ పనిముట్లకు రూ.2 వేల కోట్లు, రైతు బీమాకు రూ.3,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతుల నుంచి 2.88 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ.80 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. వ్యవసాయ రంగం కోసం ఇప్పటివరకు మొత్తం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు సీఎం తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం సౌర విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ఇందిరా మహిళా భవన్ ఏర్పాటు చేసి 150 దుకాణాల నిర్వహణకు మహిళా సంఘాలకు అవకాశం కల్పించామని, జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా గ్రూప్-1 ద్వారా 562 మంది, గ్రూప్-2 ద్వారా 1,100 మందికి నియామకాలు చేపట్టామని, వివిధ ప్రభుత్వ శాఖల్లో కలిపి దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటల మార్పిడి విధానాన్ని అనుసరించి కాలానుగుణ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట రైతు వేదికలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ప్రజాప్రతినిధులు, అధికారులు వీక్షించారు.





## 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**కూకట్ పల్లి, జూన్ 30 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ మంగళవారం బి ఎల్ ఓ రాధిక తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ, "18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్ధులు, శ్రీనివాస్, సాగర్, నరేందర్ ప్రసాద్, రమణ, భాష, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏవీబీ పురం స్థానికుల సమస్యలను ప్రభుత్వ అధికారులు వెంటనే పరిష్కరించాలి

**జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, జూన్ 30 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురం వాసుల పిలుపు మేరకు నియోజక వర్గం జనసేన పార్టీ కంటెస్ట్ ఎంఎల్ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కాలనీ వెళ్లి ప్రెసిడెంట్ సింహాద్రి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రావు, స్థానికులు తో కలిసి కాలనీ లో తిరుగుతూ అక్కడ నివాసం ఉంటున్న వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఏవీబీ పురం లో మోరీలు నిత్యం పొంగుతున్నాయని, వర్షకాలం మరి ఎక్కువ సమస్యగా ఉందని, సుమారు వంద కుటుంబాలు నివాసం ఉంటున్న సెంట్ రిటా హై స్కూల్ వెనుక, రోడ్ నంబర్ - 11 లో మంజీర, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం బాధాకరం అని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించి నివాసులకు ఊరట నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, శివశంకర్ కాలనీ ఆర్. వాసు,గోవింద్, లక్ష్మీనారాయణ, బాబూరావు, భాస్కర్ రావు, తిరుపతి, ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు మంచిర్యాల జిల్లాకు మాజీ మంత్రి హరీశ్‌రావు

**క్యాతన్‌పల్లిలో 'సింగరేణి పరిరక్షణ సదస్సు'లో పాల్గొననున్న మాజీ మంత్రి**




**మంచిర్యాల జూలై 30 (క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నేడు మంచిర్యాల జిల్లాకు రానున్నారు.చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎన్‌ఆర్ గార్డెన్స్‌లో సాయంత్రం 4 గంటలకు బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే 'సింగరేణి పరిరక్షణ సదస్సు'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు, మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి సింగరేణి డివిజన్‌లకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. సదస్సును విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే మీడియా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై సహకరించాలని కోటపల్లి మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి బాపు నాయక్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# బాధిత కుటుంబానికి నేతల ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కడ్తాల్ మండల కేంద్రంచెందిన ఓర్సు వెంకటమ్మ కళ్యాణ్ కార్ పుష్ప బాయ్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రెండు మృతురాల కుటుంబాలకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 ఒక్కో కుటుంబానికి 5000 చొప్పున రెండు కుటుంబాలకు కలిపి 20 వేల రూపాయలను మంగళవారం మృతుల కుటుంబాల ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ఎప్పుడూ ఏలాంటి సహాయం కావాలన్నా చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని అధైర్య పడద్దని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ వార్డు సభ్యులు గణేష్ మాజీ కో ఆప్షన్ సభ్యులు లయక్ అలీ నాయకులు వెంకటేష్ మహేష్ పాండు నాగరాజు యాదయ్య జంగయ్య శీను లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలే శరణ్యం

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటిసత్యం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలే శరణ్యమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలతో మమేకమై ప్రజా పోరాటాల నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా కృషి చేయాలని మాట్లాడారు. శివన్నగూడ ప్రాజెక్టును పనులను వేగవంతం చేసి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి మునుగోడు నియోజకవర్గ రైతాంగానికి తాగునీరు కాంగ్రెస్ సహాయం లోని అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేసి ప్రజాసంఘాల నిర్మాణం కోసం సంఘటితంగా ఉద్యమిస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. సామాజిక అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పార్టీ ప్రయోజనాల కోసం ఐక్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య, పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య లు పాల్గొన్నారు.

# హస్తం నాయకుల చొరవ..ఓటరు జాబితా సవరణకు ఊతం..!!

- సూరారం గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియ
- ఓటరు జాబితా సవరణపై గ్రామస్తులకు అవగాహన
- ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియపై ప్రచారం
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు వినియోగం అవసరం : కాంగ్రెస్ నేతలు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వో సృజన్ పాల్గొని ఓటరు నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్, మడక ప్రతాప్, ముల్కల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఓటరు నమోదు కోసం ముందుకు రావాలని సూచించారు. హస్తం నాయకులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్‌ఐఆర్ ప్రక్రియ గురించి అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో పేర్లు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, వివరాల్లో పొరపాట్లు ఉన్నవారు సవరణలు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ముందుగా ఓటరు జాబితాలో పేరు ఉండటం తప్పనిసరి అని వివరించారు. బీఎల్‌వో సృజన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అలాగే పేరు, వయస్సు, చిరునామా వంటి వివరాల్లో మార్పులు ఉన్నవారు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి విశేష స్పందన చూపించారు. తమ ఓటరు వివరాలను పరిశీలించడంతో పాటు అవసరమైన సవరణల కోసం దరఖాస్తులు సమర్పించారు. గ్రామంలోని ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# పిసిసి లేబర్ సెల్ నూతన నియామకాలు

**టిపిసిసి లేబర్ సెల్ ఇంచార్జ్ సంగిశెట్టి జగదీశ్వర్ రావు మరియు ఛైర్మన్ రాంబాగ్ ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు పిసిసి లేబర్ సెల్ నూతన నియామకాలు...**



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** టిపిసిసి రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి నివాసంలో నూతన నియామకాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్ నేతృత్వంలో మాదాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షురాలుగా ఎన్ శ్రీజరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా శశిరేఖ, చందానగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలుగా నాజియా బేగం, మాదాపూర్ డివిజన్ సెక్రటరీలుగా మోహన్, చైతన్యలకు నియామక పత్రాలను అందజేశారు..ఈ యెక్క కార్యక్రమంలో జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి చందానగర్ డివిజన్ అధ్యక్షురాలు పి.శాంత , ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు జి.రవి ,మియాపూర్ డివిజన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి , వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు తీసుకున్న నాయకులు, నాయకురాళ్ళు మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# పెళ్లి పంచాయితీ, సెల్‌ఫోన్ గొడవే కారణం!

**బొక్కలగుట్ట హత్య కేసు నిందితుడి అరెస్ట్**

**వివరాలు వెల్లడించిన మందమర్రి సీఐ పర్స రమేష్**



**రామకృష్ణాపూర్, జూన్ 30 ( క్రైమ్ మిర్రర్):** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామంలో ఈ నెల 28న జరిగిన గజ్జి వెంకటేష్ (అలియాస్ స్వామి) హత్య కేసును పోలీసులు ఛేదించారు. పాత కక్షలు,కుటుంబ కలహాల నేపథ్యమే ఈ హత్యకు దారితీసిందని మందమర్రి సీఐ పర్స రమేష్ వెల్లడించారు.మంగళవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం బొక్కలగుట్ట గ్రామానికి చెందిన ఒద్దెపల్లి రాజ్ కుమార్ (అలియాస్ కుమార్) హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో టాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు,. మృతుడు వెంకటేష్, నిందితుడు రాజ్ కుమార్ వరుసకు బంధువులు అవుతారు. సుమారు ఆరు సంవత్సరాల క్రితం రాజ్ కుమార్,వెంకటేష్ అక్క కూతురిని ప్రేమించి, ఆ తర్వాత పెళ్లికి నిరాకరించాడు. ఆ సమయంలో వెంకటేష్ పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టి,బలవంతంగా ఒప్పించి వారికి వివాహం జరిపించాడు. నాటి నుంచి "నీ వల్లే నాకు ఇష్టం లేని పెళ్లి జరిగింది..నిన్ను వదిలిపెట్టను" అంటూ రాజ్ కుమార్ మనసులో పగ పెంచుకున్నాడు. హైదరాబాద్ నుంచి ఊరికి వచ్చినప్పుడల్లా వెంకటేష్‌ను బెదిరిస్తూ ఉండేవాడు.దీనికి తోడు,ఇటీవల మృతుడి కుమారుడు ఆడుకుంటూ నిందితుడి సెల్‌ఫోన్‌ను కింద పడేయడంతో దాని డిస్ప్లే పగిలిపోయింది. దాన్ని రిపేర్ చేయించకపోవడంతో రాజ్ కుమార్ మరింత కక్ష పెంచుకున్నాడు.ఈ నెల 28వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో వెంకటేష్ గ్రామంలోని కిరాణా దుకాణానికి వెళ్లి వస్తుండగా, నిందితుడు రాజ్ కుమార్ అతడిని అడ్డగించాడు.సెల్‌ఫోన్ రిపేర్ విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది.ఈ క్రమంలోనే పాత కక్షలను మనసులో ఉంచుకున్న రాజ్ కుమార్ పక్కనే ఉన్న సిమెంట్ గడ్డకట్టిన రాయిని తీసుకుని వెంకటేష్ తల,ముఖంపై బాదాడు.తీవ్ర రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకునే లోపే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడి భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.నిందితుడి కోసం గాలింపు చేపట్టిన పోలీసులు.. సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కుర్మపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలోని శ్రీరామ కాలనీ ఆర్చ్ వద్ద రాజ్ కుమార్ ని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు.కేసును వేగంగా ఛేదించిన రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్,సిబ్బందిని ఈ సందర్భంగా సీఐ అభినందించారు.బాధితుడి కుటుంబానికి న్యాయం జరిగేలా నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రైవేట్ పాఠశాల బస్సుల ఫిట్నెస్ పై దృష్టి పెట్టండి

**-బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల బస్సుల ఫిట్నెస్ పై దృష్టి సారించాలని కోరుతూ టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి కృష్ణ కు ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందుకే చేశారు. కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి చుట్టుపక్కల ప్రైవేటు పాఠశాలలు కుప్పలు తెప్పలుగా ఏర్పాటు చేసి విద్యను వ్యాపారం చేసుకుని సొమ్ము చేసుకుంటున్నాయని, పాఠశాలలో సామర్థ్యం లేని బస్సులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని నిన్ను బీర్ ఎస్ వి తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. పాఠశాల బస్సులను రవాణా శాఖ అధికారులు వెంటనే తనిఖీ చేసి సామర్థ్యం లేని బస్సులపై కేసులు నమోదు చేసి పాఠశాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గణేష్ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో చాలా ప్రైవేటు పాఠశాలల బస్సులు సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకొని నడిపిస్తున్నారని, బస్సు డ్రైవర్లకు కనీసం రవాణా నియమ నిబంధనలు కూడా తెలియవని అన్నారు. ఫోన్ మాట్లాడుతూ అతివేగంతో పాఠశాల బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే ఇదే అదునుగా అధికారులు తూతూ మంత్రంగా బస్సు సామర్థ్య పరీక్షలు నిర్వహించి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని గణేష్ ఎద్దేవా చేశారు. పాఠశాల బస్సులో ఎక్కించుకునే విద్యార్థుల లిస్టుని బస్సుకు అతికించకపోవడం, బస్సులో కనీసం ప్రథమ చికిత్స సంబంధించిన మెడికల్ కిట్ కూడా లేకపోవడం విడ్డూరమని అన్నారు. అధికారులు చర్యలు తీసుకుని ఎడల స్వయంగా విద్యార్థి విభాగమే రోడ్డుపై బస్సుని నిలిపి పై అధికారులకు పట్టిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు బలగం కేశవులు,విజయ్ కుమార్,పెరుమాళ్ళ కృష్ణ , యాకుబ్,రమేష్ నాయక్, సోహెల్,జోగు నాగార్జున,శేఖర్,పరిశరాములు తదితరులు పాల్గొన్నారు.

# సాలార్ పూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కావలి పవన్ కళ్యాణ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కడ్తాల్ మండలం సాలార్ పూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలని మంగళవారం ఎన్ ఎస్ యు ఐ కావలి పవన్ కళ్యాణ్ సందర్శించారు. అదేవిధంగా అక్కడున్న అధ్యాపకుల సూచన మేరకు వాష్రూమ్స్ లేక చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా విద్యార్థుల సంఖ్య పెరగడం వల్ల క్లాస్ రూమ్స్ లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను వెంటనే ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లాలని సాలార్ పూర్ గ్రామ ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, కొప్పు మహేందర్, దర్శన్ పాల్గొన్నారు.



# విరాంజనేయ స్వామివారి ఆలయంలో

**కిరీట సమర్పణ మహోత్సవం....**



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్నపల్లి తండా గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ విరాంజనేయ స్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కిరీట సమర్పణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. శంకరి లక్ష్మి, శంకరి అనంతయ్య దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పవిత్ర కిరీటాన్ని సమర్పించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ కిరీట సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయానికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ శంకరి లక్ష్మి--అనంతయ్య దంపతులను దేవస్థాన కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వామివారి ప్రసాదం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి గోపన్నపల్లి తండాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ విరాంజనేయ స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు, భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు, శంకరి లక్ష్మి--అనంతయ్య కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి ఓటు విలువైనదే : ఆకుల శివ

**- ఓటరు జాబితాలో పేర్లు, వివరాల సవరణపై ప్రజలకు అవగాహన**

**- బీఎల్ఓలతో కలిసి గ్రామ ప్రజలను కలిసిన బీఆర్ఎస్ నాయకులు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున బీఎల్ఏలుగా సూరారం గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల శివ, బీఆర్ఎస్ నాయకులు భూపల్లి రవితేజ, బాసాని సతీష్ పాల్గొన్నారు. వీరు బీఎల్ఓలు బండం అంజలి, ఏలేశ్వరం సృజన్‌లతో కలిసి గ్రామంలోని ఓటర్ల జాబితాను ఇంటింటికీ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను సరిచూడటంతో పాటు, కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం, తప్పుగా నమోదైన వివరాలను సవరించుకోవడం, చిరునామా మార్పులు, ఇతర అవసరమైన సవరణలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని, రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటరు నమోదు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమం విజయవంతం కావడానికి బీఎల్ఓలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి తమ వివరాలను సరిచూసుకోవాలని కోరారు.




# క్యాతనపల్లి కౌన్సిల్ సమావేశం... రెండు తీర్మానాలు ఆమోదం

### చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి అధ్యక్షతన భేటీ

**క్యాతనపల్లి, జూన్ 30:** క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రెండు అంశాలతో కూడిన ఎజెండాను మున్సిపల్ మేనేజర్ డి. స్వామి సభ్యులకు వివరించారు. అనంతరం వాటిపై చర్చించిన కౌన్సిల్ సభ్యులు రెండు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఏ. మారుతి ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు, రెవెన్యూ అధికారి కె. సతీష్, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సాయి కిరణ్, సీనియర్ అకౌంటెంట్ ఇ. వీరన్న, టీపీబీవో సాయి నిఖిల్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు

**ఆత్మకూరు(ఎం),జూన్30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల రైతు వేదికలో మంగళవారం రోజు (తేదీ:30.06.2026) సాయంత్రం 4.00 గంటలకు దృశ్య శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా నిర్వహించిన "రైతు నేస్తం" కార్యక్రమాన్ని రైతులు, ప్రజాప్రతినిధులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగింది. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు అందజేయబడుతున్న ఆర్థిక సహాయం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండా మంజుల నర్సింహా గౌడ్, పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్,స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు బి. రాజశేఖర్, ఏ. వేణు, సౌమ్య, ఉపసర్పంచ్ సారయ్య, వార్డ్ సభ్యులు మరియు రైతులు రామలక్ష్మయ్య, మణికాంత్, కృష్ణ,అవిలయ్య,తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు రైతు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అభినందించారు.



# ధర్మ సేవకు గుర్తింపు..రాష్ట్ర కార్యదర్శిగా సత్యనారాయణ చార్యులు

- తెలంగాణ అర్చక సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం
- రాష్ట్ర కార్యదర్శిగా సూరారం గ్రామానికి చెందిన వంగల సత్యనారాయణ చార్యుల నియామకం
- అర్చకుల హక్కుల సాధనకు కృషి చేస్తా: వంగల సత్యనారాయణ చారి
- సూరారం నుంచి రాష్ట్ర స్థాయికి 'గ్రామస్థుల హర్షం'





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** హైదరాబాద్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన ప్రముఖ అర్చకులు వంగల సత్యనారాయణ చార్యులను తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం విశేషంగా నిలిచింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అర్చకులు, ధార్మికవేత్తలు, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, ఆలయ సేవకులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన వంగల సత్యనారాయణ చార్యులు సంఘ అభివృద్ధికి, అర్చకుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మాట్లాడుతూ అర్చకులు ఆలయ సంప్రదాయాల పరిరక్షకులని, సనాతన ధర్మ ప్రచారంలో వారి పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో సంఘం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నూతన కార్యవర్గం అర్చకుల హక్కుల సాధనలో సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం నాయకులు బసవరాజు శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో వంగల సత్యనారాయణ చార్యులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అర్చక వర్గానికి సేవలందించే బాధ్యతాయుతమైన పదవిలో నియమితులైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో పలువురు ధార్మిక ప్రముఖులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న అర్చకులకు గుర్తింపు లభించడం సంతోషకరమన్నారు. సూరారం గ్రామానికి చెందిన వంగల సత్యనారాయణ చార్యులు రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టడం ఆ ప్రాంత ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. వారి నియామకంతో గ్రామీణ అర్చకుల సమస్యలు రాష్ట్ర స్థాయిలో మరింత బలంగా వినిపించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వంగల సత్యనారాయణ చార్యులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అర్చకుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, ఆలయ సంప్రదాయాల పరిరక్షణ, యువ అర్చకుల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి అర్చకుడికి సంఘం అండగా నిలిచేలా కృషి చేస్తానని, ధూప దీప నైవేద్య అర్చక సంఘం బలోపేతానికి నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన అర్చకులు, బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, ధార్మిక సంస్థల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# జులై 4, 5 ,6 తేదీలలో భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు

**భువనగిరి, జూన్ 30(క్రైమ్ మిర్రర్):** జులై 4, 5, 6 తేదీలలో భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి శ్రీనివాస (దివ్య) ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండలం సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవనం, భువనగిరిలో జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కొత్త కొత్త విధానాలతో ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. మరోపక్క పెద్ద ఎత్తున నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్య మానవుని జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. మతోన్మాదాన్ని మను వాద భావజాలాన్ని పెంచి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి, భారత రాజ్యాంగానికి తూట్లు పోడవడానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో దొడ్డిదారిన అధికారం చేపట్టడానికి ప్రజల ఓట్లను తగ్గించడానికి ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ జాబితా సవరణ అనే కుంటి సాకుతో నిజమైన ఓట్లను తొలగించడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని వెంటనే రద్దు చేయాలని నర్సింహ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద కార్యకర్తలకు అవగాహన కల్పించడానికి ఈ రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణా తరగతులను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రారంభించి బోధిస్తారని వారితోపాటు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి యండి. జహంగీర్, రాష్ట్ర నాయకులు బండారి రమేష్ బోధిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# లీల్లా ఐలయ్యకు విద్యార్థుల సమస్యలు కనబడుట లేదా?

**వెంటనే పక్కా భవనం నిర్మించాలని బీజేవైఎం నాయకులు దయ్యాల కుమారస్వామి డిమాండ్**

**ఆత్మకూరు(ఎం),జూన్30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు పక్కా భవనం లేక అద్దె భవనంలో ఉంటూ, సరైన వసతులు లేక, చాలా అవస్థలు పడుతున్నారని బీజేవైఎం నాయకులు దయ్యాల కుమారస్వామి ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల బాధలను సోషల్ మీడియాలో వచ్చిన కథనాలలో నిజానిజాలపై కూడా ప్రిన్సిపాల్ ను అడిగి తేలుసుకున్నారు. ఈసందర్భంగా భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి మాట్లాడుతూ బాలురకు పక్క వసతి గృహం లేక, అద్దె భవనంలో ఆరాకోరా వసతులతో విద్యార్థుల చదువులు కొనసాగుతున్నాయి. విద్యార్థులు బాత్రూం లేక ఇబ్బందికి గురవుతున్నారని, సరైన సౌకర్యాలు లేవు. కానీ ఇక్కడ స్థానిక శాసనసభ్యులు మాట మాటకు మేము బడుగు బలహీన వర్గాల నాయకులమని గొప్పలు చెప్పుకునే ఈ నాయకునికి ఆలేరులో బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు కనబడటం లేవా అని ఆయన ప్రశ్నించారు. మాట మాటకు నీళ్ల ఐలయ్యను అని చెప్పుకునే ఈ నాయకుడు రీళ్ళ ఐలయ్యగా మారిపోయారని అన్నారు. రాత్రి సమయంలో విద్యార్థులకు వాష్




రూమ్ పోవాల్సి వస్తే క్రిందికి పోవాల్సి వస్తుందని, అదేవిధంగా పైనుండి నీటి వసతి సక్రమంగా లేదనీ అద్దె భవనంలో ఇంకెన్నాళ్లు కొనసాగిస్తారనీ, బీసీ విద్యార్థులను చులకన చూడడం సబబు కాదని, పక్కా భవనం నిర్మించలేరా అని ఆయన అన్నారు. బాలికల వసతి గృహంలో చిన్నపాటి వర్షానికే సముద్రంలా తలపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కమిటీకారి కృష్ణ, సీనియర్ నాయకులు చిరిగి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ బొట్ల సంపత్, ప్రధాన కార్యదర్శులు వెలగల వెంకటేష్, నరేందర్, మహేందర్, యువమోర్చా నాయకులు కంతుల శంకర్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, సుదగాని ఉదయ్ కిరణ్, బండి మహేష్, రావుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రైతు భరోసా విడుదల కార్యక్రమం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని తాళ్లసింగారం రైతు వేదికలో రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజా ప్రతినిధులు రైతులు అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీగల గిరిధర్ రెడ్డి ,పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నదని, ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని రైతులు వ్యవసాయ అవసరాలకే వినియోగించుకుని మంచి దిగుబడులు సాధించాలని సూచించారు. రైతు సంక్షేమానికి కట్టుబడి ఈ పథకాన్ని అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ రైతులు పాల్గొన్నారు.

## డిటిడిఓ మశీగ్తా నాయక్

**ఉద్యోగ విరమణ**

**యాదాద్రి భువనగిరి, జూన్ 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా డిటిడిఓ మశీగ్తా నాయక్ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత 42 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే తోటి ఉద్యోగులకు ఆదర్శప్రాయంగా నిలిచి నిబద్ధత క్రమశిక్షణతో విధులు నిర్వహించి, తోటి ఉద్యోగస్తులకు ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిడి. నాగిరెడ్డి,డిఆర్డిఓ సురేష్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యను పరిష్కరించండి.

**తహసిల్దార్ కు వినతి.**



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 127 భూమిలో అవకతవకలు ఉన్నాయని ఆ సర్వే నెంబరు భూమిని సరిచేసి రైతులకు న్యాయం చేయాలని గ్రామ రైతులు తహసిల్దార్ రాజేందర్ రెడ్డి కి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ శివారులోని 127 సర్వే నెంబర్ లో భూమి రెవెన్యూ రికార్డులో కంటే 34 ఎకరాల విస్తీర్ణం భూమి ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుతం సర్వే నెంబర్ లో ధరణి పోర్టలో ఎక్కువ భూమి నమోదయిందని ఆ నమోదైన భూములకు డిజిటల్ పట్టాదార్ పాస్ బుక్కులు ఆ సర్వే నెంబర్ తో సంబంధం లేని వ్యక్తులకు వచ్చాయన్నారు.127 సర్వేనెంబర్ లో కబ్జాదారులుగా లేని వ్యక్తుల పేర్లను పట్టాదారు రూపంలో నమోదు చేశారని తప్పుడు వివరాలతో నమోదైన వ్యక్తులు ఇతరుల పేరుపైన బదలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేసి, పంచనామా నిర్వహించి రికార్డులను సరి చేసిన తర్వాతనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించాలని తహసిల్దార్ రాజేందర్ రెడ్డి కి వినతి పత్రం లో తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డుసభ్యులు చంద్రయ్య,రమేష్,చెన్నయ్య,రిజ్వానబేగం,మంజుల రైతులు జబ్బార్ ఖాన్,ముత్యాలు,మల్లేష్, ఖాజాపాషా,వాజీద్,బాలు తదితరులు పాల్గొన్నారు..






## లింగరాజుపల్లి గ్రామానికి ప్రైవేట్ స్కూల్ బస్సులు రావద్దు

**ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి**

**ఆత్మకూరు(ఎం),జూన్30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అంటూ లింగరాజుపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి అన్నారు.గ్రామానికి చెందిన కొందరు విద్యార్థులంతా ప్రైవేట్‌కు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో ఉప సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామానికి ప్రైవేట్ పాఠశాలల బస్సులు రావద్దని హెచ్చరించారు. ప్రైవేట్‌కు తరలివెళ్తున్న విద్యార్థులను బస్సుల్లోంచి దింపేసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే మంచి విద్య అందిస్తూ మధ్యాహ్నం భోజనం పెడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఏదిగే విధంగా విద్య అందిస్తున్నారు.విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని కోరారు.

## విద్యార్థులు పాఠశాలకు తీసుకుని వెళ్ళే పుస్తకాల సంచి ఎంత బరువు ఉండాలి



**ఆత్మకూరు (ఎం),జూన్30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు ఎంత బరువు కలిగిన పుస్తకాలు గల సంచిని(బ్యాగ్ ను)తీసుకుని వెళ్ళాలి?నిబంధనల ప్రకారం జాతీయ విద్యా విధానం గైడ్ లైన్స్ ప్రకారం విద్యార్థి పాఠశాలకు పుస్తకాల సంచి బరువు విద్యార్థి బరువులో గరిష్టంగా10శాతం ఉండాలని సూచించారు. ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి 0.85గ్రాముల నుంచి 2కిలోల 200 గ్రాములుగాను, రెండవ తరగతి నుంచి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వరకు 1కిలో 700గ్రాముల నుంచి 2కిలోల 500గ్రాములుగాను, ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వరకు 2కిలోల నుంచి 3కిలోల వరకు గాను, తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వరకు 3కిలోల 500గ్రాముల నుంచి 5కిలోల వరకు బరువు ఉండాలని నిబంధనలు సూచించారు. కానీ అధిక బరువు ఉన్న పుస్తకాల సంచులను విద్యార్థులు మోస్తేనుగాను విద్యార్థులకు ఒళ్ళు, నడుం నొప్పి, వెన్నముక సమస్యలు,శరీరం ఎదుగుదల దెబ్బతింటుందని అందకు సంబంధించిన సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. కావునా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చే విద్యార్థులు మోసుకుని వచ్చే పుస్తకాల సంచులపైన దృష్టి పెట్టాల్సి ఉంటుంది.




# తిమ్మాపురంలో సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జీపీఓ సంజీవ

**ఆత్మకూరు(ఎం),జూన్30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్-2026)' ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం బూత్ స్థాయి అధికారి(బిఎల్ఓ)రజిత, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి నిర్వహిస్తున్న విధానాన్ని గ్రామ పాలన అధికారి సంజీవ మంగళవారం రోజున సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల నమోదు,మరియు మార్పులు, చేర్పుల ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ బట్టు మహేష్, ఓటర్ల జాబితా సవరణలకు వచ్చిన గ్రామ ఓటర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్ట్ కి అండగా ఉంటాం

- జర్నలిస్ట్ అనిల్ ని పరమార్శించి జర్నలిస్టుల సహకారంతో రూ.5వేల ఆర్థిక సహాయం
- అందచేసిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

**ఆత్మకూరు(ఎం),జూన్30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు . విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు , జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మొహమ్మద్ షానూర్ వారిని పరామర్శించి జర్నలిస్టుల సహకారంతో 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ కి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అండగా ఉంటుంది అని అన్నారు .రోడ్డు ప్రమాదంలో గురైన జర్నలిస్ట్ అనిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బక్కన్న నర్సింహా, జిల్లా సభ్యులు సంకూరి మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 30(క్రైమ్ మిర్రర్):** ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కోతులాపురం పొట్ట మౌనిక,చిమిర్యాల విజయ్ కుమార్, రామచంద్ర రెడ్డి,చిల్లాపురం కావలి మధు, లబ్ధిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందిన పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరట నిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్,సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పార్టీ మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలి : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్గుల్ డివిజన్ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కార్యాలయంలో బిఎల్ఓ, బిఎల్ఏ లతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్ కార్యక్రమం అమలు విధానం, ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, అర్హులైన ప్రతి ఓటరికి సేవలు అందించే ప్రక్రియతో పాటు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బిఎల్ఓ, బిఎల్ఏ లతో కాలనీల్లో ఇంటింటికీ పర్యటిస్తూ ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. ప్రతి అర్హ ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులను నిర్ణీత సమయంలో పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే సర్ కార్యక్రమ ఉద్దేశ్యం, ఓటరు జాబితా ప్రాముఖ్యత, ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో సరైన వివరాలతో ఉండాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా, ప్రతి ఇంటికి చేరుకుని అవగాహన కల్పిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, సుస్మా , తరుణ్, ధన్‌సింగ్ నాయక్, అంజన్ కుమార్, రవీందర్ రావు, నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్‌ను కలిసిన యువ నాయకుడు తాళ్ల నవీన్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతానికి మరింత వేగం చేకూర్చే దిశగా పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయాలు తీసుకుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు చేపట్టగా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా టీ. వీరేందర్ గౌడ్ నియమితులయ్యారు. కొత్త నాయకత్వంతో తెలంగాణలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న స్థానిక సంస్థలు, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను వేగవంతం చేయడం, యువత, మహిళలు, రైతులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలను పార్టీతో మరింతగా అనుసంధానం చేయడం కొత్త నాయకత్వం ముందున్న ప్రధాన లక్ష్యాలుగా భావిస్తున్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విషయంపై నవీన్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామస్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతం చేస్తామని రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా కుర్చీ చేస్తామని నితిన్ నబీన్ విన్నవించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రారావు, తుల్ల వీరేందర్ గౌడ్, చేవెళ్ల నియోజకవర్గం యువ నాయకుడు తాళ్ల నవీన్ గౌడ్ ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంతో పాటు అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత ఆర్ సీఓ లతో హాస్టళ్ల నిర్వహణ, మౌళిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టళ్లలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్,డార్మెటరీ, ఫర్నిచర్, వంటశాల, డైనింగ్ హాల్, భద్రతా ఏర్పాట్లు తదితర సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భవనాల స్థితిని పరిశీలించి, మరమ్మతులు అవసరమైన చోట వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. వసతి గృహాలను అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి లోపాలను వెంటనే గుర్తించి, నివేదిక సమర్పించాలని, తదనుగుణంగా ఆయా సంక్షేమ అధికారులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థకు జీరో విద్యుత్ బిల్లు వచ్చేలా విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కిచెన్, టాయిలెట్ వ్యర్థాలు, మురుగునీటి సమస్యలు తలెత్తకుండా ఇంకుడుగుంతల నిర్మాణాలు చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో పాఠశాలల పరిస్థితులను మెరుగ్గా తీర్చిదిద్దినట్లు, వసతిగృహాల మరమ్మతులకు నిధుల మంజూరికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రతి సంక్షేమ శాఖ లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున అధ్వాన్న స్థితిలో ఉన్న వసతి గృహాన్ని ఎంపికచేసి, పూర్తి స్థాయిలో తీర్చిదిద్దే విధంగా చర్యలకు నిధుల గురించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వర్షాకాలం కావున అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డోర్లు, కిటికీలు వైర్ మెష్ ఏర్పాట్లు, టాయిలెట్లమరమ్మత్తులు, నీటి నిల్వ లేకుండా చర్యలు వెంటనే చేయాలన్నారు. ఆహారం విషయంలో జిల్లాలో ఎక్కడ ఫుడ్ పాయిజన్ సమస్య ఉత్పన్నం కావడానికి వీలులేదని, ఎక్కడైనా సంఘటన జరిగితే కఠినచర్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు దగ్గరలోని వసతి గృహాలను మ్యాపింగ్ చేయాలన్నారు. వసతి గృహాల్లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత గ్రీవెన్స్ లలో అడ్మిషన్లు, బదిలీల కొరకు వచ్చిన దరఖాస్తులకు మిగులు సీట్లలో అవకాశం కల్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా బిసి, సాంఘీక సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, ఆయా శాఖల ఆర్ సీఓ లు, విద్యుత్ శాఖ ఏవో కె. శ్రీధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**మందమర్రి టౌన్ జూన్ 30 క్రైమ్ మిర్రర్:** మందమర్రి నూతన లయన్స్ క్లబ్ కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం శ్రీకృష్ణ గార్డెన్ లో నిర్వహించమని తెలిపారు. దీనిలో అధ్యక్షునిగా పెండ్యాల గౌతం చారి, కార్యదర్శిగా ఎండి జాకీర్, కోశాధికారిగా బుర్ర ఆంజనేయులు ఎంపిక చేసి వీరికి రికల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణములోని ప్రజలకు లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవలను వేగవంతంగా అందించేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ వారు తెలిపారు. దేశ, రాష్ట్రస్థాయిలో లయన్స్ క్లబ్ సేవలు కు విశేష గుర్తింపు కలదని అన్నారు. లక్షల మందికి ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి కంటి వెలుగును ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ కే దక్కిందని తెలిపారు. అంతేకాకుండా వివిధ సేవా కార్యక్రమాలను దేశవ్యాప్తంగా క్లబ్ నిర్వహించడం గర్వించదగ్గ విషయమని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ సతుకు సుదర్శన్, ప్రోగ్రాం కో చైర్మన్, పోలు శ్రీనివాస్, అరసవెల్లి శ్రీనివాస్, కొక్కుల మధు, తౌటం. శ్రీనివాస్ కొట్ల అనిత తోపాటు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కల్వర్టు లేక జరుగుతున్న ప్రమాదాలు..పట్టించుకోని అధికారులు




**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** :పిట్లం మండల కేంద్రంలో కల్వర్టు లేక మరో కారుకు ప్రమాదం.కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని తిమ్మానగర్ రోడ్డులో విద్యుత్ కార్యాలయం ఎదురుగా ఉన్న మురికి కాలువ వద్ద మరోసారి కల్వర్టు లేక కారు ప్రమాదానికి గురైంది.కల్వర్టు లేకపోవడంతో శనివారం ఒక కారు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే.మళ్లీ మంగళవారం మరో కారు కాలువ అంచు వద్ద ఇరుక్కుపోయి తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది.గత కొన్ని రోజులుగా ఇదే ప్రాంతంలో వరుసగా వాహనాలు ప్రమాదానికి గురవుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## గునికా కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**ఎల్బీనగర్ జూన్ 30 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మరియు సేవా సమితి సభ్యులందరి తరఫున గునికా కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడు నీ జీవితాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ప్రేమ, ఉన్నత చదువులు అభ్యసించి కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని, నీ ప్రతి కల సాకారం కావాలి, నీ ప్రతి అడుగు విజయవంతం కావాలి, నీ చిరునవ్వు ఎప్పుడూ ఇలాగే వెలుగుతూ ఉండాలి అని ఆశీర్వదించారు.

## చాడ శ్రీధర్ రెడ్డి వర్ధంతి



**ఆత్మకూరు(ఎం)జూన్ 30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండూర్ మండలం చాడ గ్రామ ముద్దుబిడ్డ చాడ శ్రీధర్ అమర్ రహే ఇంటర్మీడియట్ దశనుండే శ్రీధర్ రెడ్డి ఏబీవీపీ లో పని చేసేవాడు.శ్రీధర్ రెడ్డి చదువు పూర్తికాగానే ఉదయం దినపత్రికలో గ్రామీణ విలేకరిగా చేరాడు.మోత్కూర్ ప్రాంతంలో క్రాస్ సంస్థ చేస్తున్న ఆగడాలను మొత్తం సవివరంగా పత్రికలలో ప్రచురించి వారి బండారం బయట పెట్టి ,మతమార్పిడులు అరికట్టడంలో క్రియాశీలకగా పని చేయడం జరిగింది.దీనితో పీపుల్స్ వార్ నక్సలైట్లు దారికాచి మోత్కూర్ వద్ద అతి కిరాతకంగా శ్రీధర్ రెడ్డిని హత్య చెయ్యడం జరిగింది.భరతమాతను నుదుటి సింధూరంగా ఎందరో జాతీయవాదం మనస్ఫూర్తిగా జాతీయ వాద సిద్ధాంతం కోసం దేశద్రోహులను ఎదిరించిన ధీరుడు. నేడు అమరుడు చాడ శ్రీధర్ రెడ్డి వర్ధంతి.

### ఏసిపి మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**వలిగొండ, జూన్ 30(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డిని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా నిరంతరం కృషి చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా వారన్నారు.

## ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టలబేగంపేట్ లో మంగళవారం ఇంటింటికి తిరుగుతు ఓటరు నమోదు, సవరణ గణన ఫారాలను అందజేసిన బీఎల్ఓ అధికారులు అనంతరం ఆ పత్రంలో ఉన్న వివరాలను నమోదు చేసి మరుసటి రోజు అందజేయాలని ఓటర్లకు తెలియజేసిన బీఎల్ఎలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒకరు తమ ఓటు హక్కును సరిచూసుకోవాలని, అర్హులైన వారందరు ఓటరుగా నమోదయ్యేలా చూడాలని వారు అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఓటరు జాబితా నమోదు, సవరణ ప్రక్రియ నిర్వహించడంతో స్థానిక పార్టీ నాయకులతో కలిసి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. ప్రజా స్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరును చైతన్యపరచడం మన బాధ్యత అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఎల్ ఓ లు స్థానికు లు తో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.

